నిష్పక్షపాత వార్తల సమాహారం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

శనివారం 14-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 296 రూ॥ 6.00





# మంత్రివర్గంలో బెస్ట్ పర్ఫార్మర్‌గా పేరు తెచ్చుకున్న "పొంగులేటి"



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888













## తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు



## డెడ్‌లైన్ విధించి పనిచేయడం

# ఆయన నైజం









- రెవెన్యూ శాఖలో కీలక సంస్కరణలు తెచ్చిన సమర్థ నేత
- కేవలం పదిరోజుల్లో "వెలుగుమట్ల" సమస్యను పరిష్కరించిన నేత
- నిజమైన బాధితులను గుర్తించి ఇళ్ల పట్టాలు అందజేత
- డిసెంబర్ 9 నాటికి గృహప్రవేశాలు జరిపేందుకు ఇప్పటినుంచే చర్యలు
- పదెకరాల్లో మోడల్ కాలనీ నిర్మాణం
- సమర్థవంతమైన పనితీరుతో మంత్రివర్గంలో స్థానం సుస్థిరం
- ఆదేశాలివ్వడమే కాదు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఆయన పనితీరుకు నిదర్శనం
- ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ముగ్గురు మంత్రులు



**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు పదిహేను రోజుల్లోగా ఇళ్ల పట్టాలిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని మడమతిప్పని నాయకుడిగా నిరూపించుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారమే మార్చి 11న ఉపముఖ్యమం త్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావులతో కలిసి 311 మంది బాధితులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. మంత్రిగా ఆయన ఏ విషయంలోనైనా వేగంగా స్పందించి అనుకున్నదానికంటే పని పూర్తిచేస్తారన్న పేరుంది. ఆ పేరును వెలుగుమట్ల బాధితుల విషయంలో కూడా మార్చి 1న ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు రోజుల ముందే ఈ ప్రక్రియను పూర్తిచేసి సెభాష్ అనిపించుకున్నారు.

గత ఫిబ్రవరి నెలలో వెలుగుమట్ల (ఖమ్మ) భూదాన్ భూముల్లో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారంటూ పేదల ఇళ్లను కూల్చివేతతో వివాదం రాజుకుంది. జిల్లాకు చెందిన ముగ్గ రు నాయకులు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తుండటంతో విపరీతమైన ఆరోపణలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఇష్టానుసారం వార్తలు రావడంతో ఈ ముగ్గురు మంత్రు లు చాలా ఇబ్బంది పడిన మాట వాస్తవం. తమపై వస్తున్న ఆపవాదులనులను అసత్యాలని నిరూపించేందుకు ముగ్గురు మంత్రులు తక్షణమే రంగంలోకి దిగి సమస్య పరిష్కారానికి అడుగులు ముందుకు వేసారు. ఆవిధంగా చర్యలు తీసుకున్న తర్వాత మార్చి 11న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన చేతుల మీదుగా బాధితులకు పట్టాలు పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు "నష్ట నివారణ చర్యల్లో" కీలక పాత్ర పోషించారు. అర్హులైన బాధితులను గుర్తించాలని కలెక్టర్‌ను అదేశించడమే కా కుండా, మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడానికి పదెకరాల భూమిని గుర్తించాలని సూ చించారు. ఆదిశగా ఆయన వ్యక్తిగతంగా ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు కృషిచేశారు.

ఇక రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రంగంలోకి దిగి, తన శాఖకు చెందిన సమస్యే కావడంతో, ఖాళీ చేయించిన కుటుంబాలకు కావలసిన భూమినిఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించారు. గుర్తించిన భూమికి వారంలోగా నిర్మాణానికి అవసరమైన నీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేస్తామని స్పష్టం చేశా రు. ఆవిధంగా ముగ్గురు మంత్రులు గత కొద్దికాలంగా అనవసర రాద్ధాంతానికి కారణమైన వెలుగుమట్ల వివాదానికి ముగింపు పలికారు. అంతేకాదు ఈ ఏడాది డిసెంబర్ 9నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి ముఖ్యమంత్రిచేత గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తామని కూడా స్పష్టం చేయడం విశేషం. బాధితులను ప్రస్తుతం కొన్ని తాత్కాలిక షెల్టర్లకు తర లించారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్, తదితర ఫంక్షన్ హాళ్లలో 700 బాధితులకు స దుపాయం కల్పించగా, మరికొంతమందిని కూల్చివేతల ప్రక్రియ పూర్త యిన వెంటనే ప్ర భుత్వ పునరావాస కేంద్రాలకు కలెక్టర్ తరలించారు.

ఇక రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకుఅనుకున్న ప్రకారం మోడల్ కాలనీ నిర్మాణం పూర్తిచేసి, వీరితో గృహప్రవేశాలు పూర్తిచేయించాలన్న కృతనిశ్చయంతో వున్నారు. కాలనీ నిర్మాణానికి అవసరమైన విశాలమైన రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పిస్తారు. ఇక పారిశుద్ధ్య కార్యక్రమం కింద స మగ్రమైన రీతిలో మురుగునీటి పారుదల సౌకర్యాన్ని కల్పించనున్నారు. అంతేకాదు కాలనీలో ఒక ఆసుపత్రి, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నిర్మిస్తారు. ప్రభుత్వ వీటిని మిగిలిన 16ఎకరాల స్థలంలో నిర్మిస్తారు. వీటితో పాటు ఒక కమ్యూనిటీ హాల్‌ను, కమర్షియల్ కాం ప్లెక్స్‌ను నిర్మాణాలు కూడా పూర్తిచేస్తారు. ఈ శాఖ మంత్రి కావడంతో పొంగులేటి శ్రీని వాసరెడ్డి ప్రత్యేకంగా ఈ పనులను పర్యవేక్షించనున్నారు. ప్రజాప్రభుత్వంలో నిరుపేదలకుఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమన్న సత్యాన్ని నిరూపించే దిశగా ముఖ్యంగా వివాదాస్పద వెలుగుమట్ల బాధితుల విషయంలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ,గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు చర్యలు తీసుకుంటున్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయిలో ఎంతో చురుగ్గా పనిచేశారు. క్షేత్రస్థాయిలోఅధికార్లతో సామాజిక–ఆర్థిక సర్వే చేయించారు. సుమారు 412మంది బాధితులను గు ర్తించగా తొలిదశలో 311మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అనర్హులకు జాబితాలో చోటు లేకుండా పారదర్శకంగా సకల జాగ్రత్తలు తీసుకున్నారు. "పేదవాడి కన్నీరు తుడవడమే తన ధ్యేయం"గా పొంగులేటి పనిచేస్తున్నారు. వెలుగుమట్ల కూల్చివేతల విషయంలో తన పై వచ్చిన ప్రతికూలతను మానవతా దృక్ప థంతో వ్యవహరించి బాధితులకు శాశ్వత పునరావాసం కల్పిం చడం ద్వారా సానుకూలంగా మలచుకోవడం ఆయన సమర్థ నాయకత్వాన్ని వెల్లడిస్తోంది.




కేవలం స్థానిక సమస్యలకే కాదు రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారం కోసం "భూ భారతి పోర్టల్"తో పాటు కొత్త రెవెన్యూ చట్టాన్ని అమల్లోకి తేవడంలో కీలకంగా వ్యవహ రిస్తున్నారు. ధరణి సమస్యలను పరిష్కరిస్తూ సుమారు 2.35లక్షల పెండింగ్ మ్యుటేషన్ల ను క్లియర్ చేయడం ఆయన ప్రతిభకు, నిబద్ధమైన పనితీరుకు నిదర్శనం. ధరణి పోర్టల్ లో అప్పీలు చేసుకునే అవకాశం పరిమితంగా వుండేది. ఈ ఇబ్బందిని అధిగమించే రీతిలో, తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిల్లోనే సమస్యను పరిష్కరించుకునే వెసులుబాటు కల్పించడం భూభారతి చట్టం ప్రత్యేకత. ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి కమతానికి 12అం కెలతో కూడిన "భూదార్ నెంబరు"ను కేటాయిస్తారు. దీని ద్వారా భూమికి సంబంధించిన పూర్తి వివరాలు, మ్యాప్‌లు అందుబాటులో వుంటాయి. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియుసర్వే విభాగాలను ఒకే ఛత్రం కిందికి తెచ్చారు. దీనివల్ల భూమి రిజిస్ట్రేషన్ కాగానే ఆ టోమేటిక్‌గా మ్యుటేషన్ జరిగేలా, వారసత్వ భూములు ఎటువంటి జాప్యం లేకుండా బదలాయింపు జరిగేలా నిబంధనలు రూపొందించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సాదా బైనామాలను క్రమబద్ధీకరించే అవకాశం కల్పించారు. ఫిర్యాదులు, అప్పీళ్ల విషయంలో రైతులనుంచి ఎటువంటి ఫీజులు వసూలు చేయరు. ఆబాదీ, గ్రామకంఠం భూములకు కూడా యాజమాన్య హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ చట్టాన్ని కొన్ని మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి "ఇంటిగ్రేటెడ్ డిజిటల్ సిస్టమ్" అందుబాటులోకి రానుంది. దీనిద్వారా రైతులు ఒక్క క్లిక్‌తో తమ భూముల వివరాలు తెలుసుకోగలుగుతారు. ధరణికి, భూభారతికి వున్న ప్రధానమైన తేడా ఏంటంటే, ధరణిలో కేవలం డిజిటల్ రికార్డులుండగా, భూభారతిలో డిజిటల్‌తో పాటు మాన్యువల్ రికార్డులను కూడా నిర్వహిస్తారు. రాష్ట్రంలోని 18లక్షల ఎకరాల భూములు వివాదాల్లో వుండటం వల్ల పార్ట్–బి (నిరోధిత జాబితా)లో వుండిపోయాయి. ఇప్పుడు కొత్తగా తెచ్చిన భూభారతి ద్వారా సమస్యలు పరిష్కరించి అసలైన యజమా నులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిస్తు న్నారు. రెవెన్యూ శాఖలో ఇన్ని మార్పులు తీసుకొ చ్చిన ఘనత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిదే అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

రాష్ట్ర వ్యాప్తం గా మూడులక్షల ఇళ్లను నిర్మించే లక్ష్యాన్ని సాధించాలన్న తపన ఆయనలో బాగా కనిపిస్తున్నది. ఈ దిశగా అధికార్లను పరుగులు పెట్టిస్తున్నారు. మార్చి నెలాఖరుకు మొదటి విడత పూర్తిచేసి, ఏప్రిల్ నుంచి రెండో విడత ప్రారంభించాలన్న కృతనిశ్చయంతో వున్నారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో "బెస్ట్ పర్మాఫర్మర్"గా పొంగులేటి ఇప్పటికే పేరు తెచ్చుకున్నారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేయడం, పనులపై పూర్తి అవగా హనతో అధికార్లపై పట్టు సాధించి పనులు చేయించడం ఆయన ప్రత్యేకత. ఈ లక్షణమే ఆయన్ను విలక్షణ నాయకుడిగా గుర్తింపు తెచ్చింది.

అంతదాకా ఎందుకు, ఎన్నో ఏళ్లుగా ఏటూ తేలని, వెలుగుమట్ల భూముల వివాదాన్ని కేవలం పదకొండు రోజుల్లో పరిష్కరించి, బాధితులకు పునరావాస సదుపాయం ఘనత పొంగులేటిదే అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. దీంతో ఇప్పటివరకు ఆ భూముల్లోతాము నిర్మించుకున్న ఇళ్ల విషయంలో సందిగ్ధంతో వున్న బాధితులకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించినట్లయింది. మార్చి నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశా లు నిర్వహించాలన్నది ఆయన లక్ష్యం. ఇందుకోసం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయిస్తున్నారు.

భూముల సర్వే విషయంలో ఇప్పటివరకు అనుసరిస్తున్న సంప్రదాయ విధానానికి స్వస్తి పలికి, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. భూ రికార్డులు మరింత కచ్చితంగా వుండేందుకు వీలుగా జీపీఎస్, డీజీపీఎస్ రోవర్ పరికరాలను ప్రవేశ పెట్టారు. ఇక రెవెన్యూ శాఖను కేవలం పన్నులు వసూలు చేయడానికి మాత్రమే కాకుండా, ప్రజా సేవకు పనిచేసేవిధంగా తీర్చిదిద్దారు. రెవెన్యూ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసే క్రమంలో ఇప్పటివరకు అద్దె ఇళ్లలో కొనసాగుతున్న 230 తహసీల్దార్, ఆర్డీవో కార్యాల యాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు రచించారు. ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణంలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా, ఒక్కొక్క ఇంటికి అందించే రూ. 5లక్షలను నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నాలుగు విడతలుగా జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

రెవెన్యూగృహ నిర్మాణ శాఖలతో పాటు ఆయన సమాచార పౌరసంబంధాలశాఖను కూడా నిర్వహిస్తున్నారు. ఈ మూడు శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరు తెచ్చుకున్నారు. ఆయన సొంత జిల్లా అయిన ఖమ్మం జి ల్లాలో పూర్తిగా పది స్థానాలను కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చేలా చేసిన ఘనత ఆయనదే. ఆ విధంగా ఆయన సొంత జిల్లాతో పాటు, కేబినెట్‌లో కూడా తన స్థానాన్ని పదిలం చేసుకు న్నారు. పనితీరు విషయంలో ఆయన ప్రభుత్వం, ప్రజలనుంచి పూర్తి మార్కులు సంపా దించుకున్నారు. పొంగులేటి విజయంలో ఆయన పాటించే "డెడ్‌లైన్" అంశం చాలా కీల కం. ఆయన సాధిస్తున్న విజయాలకు దీన్ని పాటించడమే ప్రధాన కారణం. అంతేకాదు ఆయన కేవలం ఆదేశాలివ్వడానికే పరిమితం కారు. క్షేత్రస్థాయిలో పనుల తీరును ఎప్పటి కప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తుంటారు. ఆయన పాటించే "డెడ్ లైన్" వల్ల తక్కువ సమ యంలో ఎక్కువ ఫలితాలు చూపగలు గుతున్నారు.




# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

శనివారం 14-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 296 రూ॥ 6.00




## "డీఎం అండ్ హెచ్ఓ" ల దారుణాలు? ఎపిసోడ్-3

# ఆరోగ్య శాఖలో అధికారుల అవినీతి కంపు?



### ఉమా గౌరీ ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకొని మరి వసూళ్లు?

### మేడ్చల్ మాల్కాజ్‌గిరి "డీఎం అండ్ హెచ్ ఓ" ఉమా గౌరీ మీద వస్తున్న ఆరోపణల మీద దర్యాప్తు చెయ్యకపోతే తప్పుడు సంకేతాలు వెళ్లొచ్చు?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive




## ఇప్పటికైనా మంత్రి స్పందించకపోతే మొదటికే మోసం రావొచ్చు?




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



## మంత్రులకు అసలే అచ్చిరాని ఆరోగ్య శాఖ?

- అధికారులు చేసే అవినీతి మంత్రులకు అంటుకొని పదవులు పోయినవారున్నారు?
- ఒక్కసారి ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేస్తే రాజకీయం అవుట్ అయిన మంత్రులున్నారు?
- మంత్రి దామోదర రాజ నర్సింహ మెతక వైఖరి అధికారులు అలుసుగా తీసుకుంటున్నారు?
- రాష్ట్ర స్థాయి నుంచి కింది స్థాయి దాకా అవినీతి భోజ్యం చేస్తున్నారు?
- ఆరోగ్య శాఖలో అవినీతి కంపు నింపు తున్నారు?




వైద్య శాఖలో కొందరు అధికారుల ఇష్టారాజ్యం?

ఆపరేషన్ ఆపేసి.. ఆసుపత్రి సీజ్ చేసి!?

## మంత్రి మంచితనం అలుసుగా తీసుకుంటున్న ఉన్నతాధికారులు?

- అవినీతి బండారాలు బైటకు రాకుండా జాగ్రత్త పడుతున్న అధికారులు?
- ఆసుపత్రులను ఇబ్బంది పెడుతున్న "డీఎం అండ్ హెచ్ఓ"లు?
- "మేడ్చల్ మల్కాజిగిరి "డి ఎం అండ్ హెచ్ ఓ" మీద లెక్క లేనన్ని ఆరోపణలు?
- ప్రభుత్వ వైద్యుల నుంచి మొదలు ప్రైవేట్ ఆసుపత్రులను వేధించుకు తింటున్నట్లు విమర్శలు?
- ఉమా గౌరీ బాధితులు వందల్లో ఉన్నట్లు సమాచారాలు?
- ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి లక్షల్లో వసూళ్లు?
- లంచం ఇవ్వకుంటే వెంటనే ఆగమేఘాల మీద ఆసుపత్రులు సీజ్?
- ఎలాంటి కారణం లేకున్నా లక్షలు సమర్పించుకోవాల్సిందే?
- అనవసరంగా మంత్రి అపఖ్యాతి మూట గట్టుకోవాల్సి రావొచ్చు?

## దమ్మాయిగూడ సత్యనారాయణ కాలనీలో ఆరు లక్షలు ఇచ్చాను?




# "ఉమా గౌరీ మాయలు.. అనుచరుల లీలలు?

హైదరాబాద్, నేటిధాత్రి:

పుండుకు ఆదిలోనే మందు వేయాలి. లేకుంటే అది వ్రణమైతుంది. శరీరాన్ని తింటుంది. అవినీతి కూడా అంతే. ఆదిలోనే దానిని తుంచేయకపోతు సమాజాన్ని తింటుంది. వ్యవస్థను నాశనం చేస్తుంది. ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది. ఎలాంటి సంబంధం లేకపోయినా పాలక పెద్దల రాజకీయంతో ఆడుకుంటుంది. ఇక్కడ సరిగ్గా అదే జరుగుతుందన్న అనమానం వ్యక్తమౌతోంది. తెలంగాణలో వైద్య ఆరోగ్య శాఖలో కొంత మంది అదికారు ల మూలంగా మంత్రి దామోదర రాజనర్సింహ పేరు అపఖ్యాతి పాలౌతుందన్న మాటలు వినిస్తోంది. సహజంగా మంత్రి దామోదర రాజనర్సింహ అత్యంత సౌమ్యుడు. ఉమ్మడి రాష్ట్రంలోనైనా, ఇప్పుడైనా ఎలాంటి వివాదాలు లేకుండా, రాకుండా తన పని తాను చేసుకుపోయే మంత్రి. అలాంటి ఆయన నిర్వహిస్తున్న శాఖలో కొంత మంది అధికారులు ఆరోగ్య శాఖను భ్రష్టుపట్టిసున్నారు. వైద్యశాఖను అవినీతి కంపులో కూరుకుపోయేలా చేస్తున్నారు. నిజానికి వైద్య శాఖ అంటేనే ఎంతో మందికి గౌరవం వుంటుంది. వైద్యులంటే ఎంతో నమ్మకం వుంటుంది. వైద్యులను చూస్తే మొక్కబుద్ధవుతుంది. ఏ వ్యవస్థలోనైనా సరే చీడపురుగులు వుంటారు. అలాగే వైద్యశాఖలోనూ వుంటారు. అలాంటి చీడ పురుగుల మూలంగా వైద్యశాఖకు చెడ్డపేరు వస్తోంది. అసలు ఆరోగ్యశాఖ అంటేనే రాజకీయ నాయకులు భయపడుతుంటారు. ఆ శాఖ తీసుకోవాలంటేనే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. రాజకీయాల్లో కూడా చాల సెంటిమెంట్లు వుంటాయి. ఒక్కసారి స్పీకర్‌గా పనిచేసిన నాయకుడికి ఇక రాజకీయం వుండదు. మరుసటి ఎన్నికల్లో గెలుపు వుండదు. అప్పటిదాక సాగిన రాజకీయం ఆగమ్యగోచరమౌతుందన్న నమ్మకాలు వున్నాయి. అలాగే మంత్రి వర్గంలో ఏ శాఖకు లేని సెంటి మెంటు కూడా వైద్యశాఖకూ వుంది. ఒక్కసారి వైద్యశాఖ మంత్రిగా పనిచేసిన ఏ నాయకుడైనా సరే తర్వాత రాజకీయం అంతంత మాత్రమే అనేది అనేక సార్లు రుజువైంది. ఆ సెంటిమెంటే నిజమైంది. అది కేవలం మూఢ నమ్మకం అనుకునేవాళ్లు వుండొచ్చు. కాని నిజమైన సందర్భాలు ఎక్కువగా వుండడంతో వైద్యశాఖ అంటే నాయకులు భయపడతారన్నది కూడా అంతే నిజం. అలా రాజకీయంగా కనుమరుగైన నాయకులు చాలా మంది వున్నారు. ఒక్కరో ఇద్దరో మళ్లీ రాజకీయాల్లో వున్నా చురుకైన పాత్ర పోషించి వారు లేరు. క్రియాశీల రాజకీయాలను ఏలినా వారు లేరు. అంతకు ముందు వున్న రాజకీయ బలం వున్నది లేదు. రాజకీయంగా నిలదొక్కుకునేందుకు తర్వాత వారు పడే శ్రమ అంతా ఇంతా కాదు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చెందిన నాగం జనార్ధన్‌రెడ్డి ఎప్పుడైతే వైద్యశాఖ మంత్రి అయ్యారో ఆయన రాజకీయ ప్రస్తానం కుదుపులకు లోనైంది. తర్వాత ఆయన రాజకీయం మునుపటిలా సాగకుండాపోయింది. ఆయన ఎన్ని పార్టీలు మారినా ఆయన రాత పూర్వవైభవం చూసింది లేదు. అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత కూడా తొలి ఉప ముఖ్యమంత్రిగా వైద్యశాఖ మంత్రిగా పనిచేసి తాటి కొండ రాజయ్య రాజకియం అక్కడితో ఆగిపోయింది. ఏదో రకమైన రాజకియ అడ్డంకులు ఎదురౌతూనే వున్నాయి. ఇప్పటికీ ఆయనకు రాజకీయ భవిష్యత్తు కనిపించడం లేదు. తర్వాత వైద్యశాఖ మంత్రులుగా పనిచేసి వారిలో అప్పటి వరకు కీలకమైన పాత్ర పోషించిన వారి రాజకీయం కూడా అంతంత మాత్రంగానే వుంది. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి రాజకీయం ఆగిపోయింది. తర్వాత ఈటెల రాజేందర్ లాంటి నాయకుడికి రాజకీయం తలకిందులైంది. రాజకీయాల్లో వున్నారంటే వున్నారన్నట్లే కాని ఆయన గత వైభవం లేదన్నది వాస్తవం. ఆరోగ్యశాఖ నిర్వహించిన తర్వాత ఎన్నికల్లో గెలిచింది కేవలం ఇద్దరు నాయకులు మాత్రమే వున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్. రాజశేఖరరెడ్డి, తెలంగాణలో హరీష్‌రావు. అయితే ఈ ఇద్దరు వైద్య ఆరోగ్యశాఖను అదనపు శాఖలుగా నిర్వహించిన నాయకులు మాత్రమే. మిగతా నాయకులంతా పూర్తిగా వైద్య ఆరోగ్యశాఖలు నిర్వహించారు. అందులో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన రోశయ్య కూడా వైద్యశాఖ మంత్రిగా పనిచేసిన తర్వాత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత ఈటెల రాజేందర్‌లాగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. ఒక్కసారి వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన తర్వాత సుదీర్ఘ కాలం పాటు ఎన్నికల్లో గెలవని నాయకులు వున్నారు. అందులో కోడెల శివప్రసాద్ రెడ్డి వున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆయన ఎన్నికల్లో గెలిచిన స్పీకర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రులుగా పనిచేసిన సంబాని చంద్రశేఖర్, శనక్కాయల అరుణ లాంటి వారు రాజకీయాలకు పూర్తిగా దూరమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన ప్రస్తుత ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తర్వాత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తెలంగాణ వచ్చిన తర్వాత స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య అకారణంగా తన పదవిని కోల్పోయారు. తర్వాత ఎన్నికల్లో గెలిచినా, రాజకీయ త్యాగాలతో మొదటికే మోసం తెచ్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యే అయ్యేందకు శతవిదాల ప్రయత్నం చేస్తున్నారు. ఆఖరుకు వచ్చే ఎన్నికల్లో టికెట్ వస్తుందో లేదో అన్న డైలమాలోనే వున్నారు. తర్వాత వైద్యశాఖ మంత్రిగా పనిచేసిన లక్ష్మారెడ్డి రాజకీయాలకు దూరమయ్యారు. ఈటెల రాజేందర్ వైద్యశాఖ మంత్రిగా బాద్యతలు చేపట్టినప్పుడే ఇక రాజకీయం అవుట్ అనే వార్తలు వచ్చాయి. అలాగే జరిగింది. తర్వాత అదనపు శాఖగా నిర్వహించిన హరీష్‌రావు గెలిచారు. కాని ప్రబుత్వం పోయింది. ఆయన రాజకీయం ఎటు మలుపు తిరుగుతుందో చెప్పలేం. ఎందుకంటే అదనపు శాఖలుగా చూసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్యలు ముఖ్యమంత్రుల య్యారు. మరి తెలంగానలో అదనపు శాఖగా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన హరీష్ రాజకీయం ఎటు మలుపు తిరుగుతుందో కాలమే నిర్ణయిస్తుంది. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాద్యతలు నిర్వహిస్తున్న దామోదర రాజనర్సింహ ఎంతో సౌమ్య స్వభావం వున్న నాయకుడు. ఆయన మంచి తనం కూడా ఆ శాఖ నిర్వహణలో పనికి రాకుండా పోతోందని అంటున్నారు.

మంత్రి మంచి తనాన్ని సాకుగా తీసుకొని కొంత మంది అదికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు అనేకం వస్తున్నాయి. మంత్రి మెతక తనాన్ని అసలుగా తీసుకొని కొంత మంది పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. అనేక రకాల విమర్శలు ఎదుర్కొంటున్న డిఎంఅండ్ హెచ్ఓలువున్నారు. వారిలోమొదటి వరుసలో మేడ్చల్, మల్కాజిరిగి డిఎంఅండ్‌హెచ్ఓ ఉమా గౌరీ మీద పెద్ద ఎత్తున ఆరోపణలు వున్నాయి. అటు ప్రభుత్వ వైద్యుల నుంచి మొదలు, ప్రైవేటు ఆసుపత్రులను ఆమె వేదించుకు తింటున్నారని అంటున్నారు. హైదరాబాద్ పరిధిని కూడా తనలో కలుపుకున్న మేడ్చల్, మ ల్కాజిగిరి డిఎంఅండ్‌హెచ్ఓ ప్రైవేడు ఆసుపత్రులను నుంచి పెద్దఎత్తున వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. పత్రికల్లో పుంఖాను పుంకాలుగా వార్త కథనాలు వస్తున్నాయి. పొగలేనిదే నిప్పురాదు. అయినా బాదితులు మీడియా ముఖంగా వీడియోలు కూడా విడుదల చేస్తున్నారు.

నేటిధాత్రికి ఆమె బాదితులు ఎంతో మంది ఫోన్లు చేస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న కష్టాలు చెప్పుకుంటున్నారు. ఆమె వేదింపులు భరించలేకపోతున్నామంటున్నారు. మహిళా వైద్యులను కూడా ఆమె ఎంతో వేదస్తున్నారని తెలుస్తోంది. ఒక ప్రైవేటు

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

సైన్యం ఏర్పాటు చేసుకొని ఆసుపత్రులకు ఫోన్లు చేసి అనుచరులను పంపించి వసూలు చేస్తుందంటున్నారు. ఏ ఆసుపత్రి నిర్వాహకులు ఎంత ఇవ్వాలో, ఎక్కడ ఇవ్వాలో నిర్ణయిస్తారట. చెప్పిన గడువులోగా అడిగింది ఇవ్వకుంటే ఆసుపత్రిని సీజ్ చేస్తామంటారు. పైగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూడ ముందే ఆసుపత్రి సీజ్ చేసి తర్వాత వసూలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెబుతున్నారు. గత గత సంవత్సర కాలంగా ఆమె వేదింపులు భరించలేకపోతున్నామని వైద్యులు, ప్రైవేటు ఆసుపత్రులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. అయితే తాను నెల నెల ఎవరికి ఇవ్వాలో వారికి ఇవ్వకుంటే, మీకంటే నాకు ఎక్కువ ప్రెజర్ వుంటుందని ఉమా గౌరీ అంటున్నట్లు కూడా బాధితులు చెబతున్నారు. అంటే ఆమె నెల నెల పై స్థాయి పంపిస్తున్నామన్న మాట ఎవరి గురించి చెబుతోందన్న దానిపై కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అందుకే మంత్రి దామోదర రాజనర్సింహ శాఖ పరిస్థితిని అదుపు చేయకపోతే, జరుగుతున్న అవినీతిని అరికట్టకపోతే, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా మంత్రికి చెడ్డ పేరు వస్తుంది. అవినీతి అదికారులపై దర్యాప్తు చేసి పరిస్థితి చక్కదిక్కపోతే ప్రభుత్వం పరువు పోతుంది.




# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025

శనివారం 14-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 296 రూ॥ 6.00




## అస్సోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

- ●శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ
- ●కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం




గువాహటి, నేటిధాత్రి:

అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరాఝార్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే



గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.



## అమరావతి నిర్మాణాలు మరింత వేగవంతం



- ●రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు
- ●చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి
- ●3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం
- ●'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు
- ●ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం
- ●గ్యాస సరఫరాలో ఇబ్బందుఉల రాకుండా మంత్రుల పర్యవేక్షణ
- ●ఏపీ కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

అమరావతి, నేటిధాత్రి:

అమరావతిలో ప్రతిష్ఠాత్మక సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. అలాగే రాజధానిలో తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అభివృద్ధికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించేందుకు నిర్ణయించారు. ఇందుకోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు.

మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు. అలాగే పోలీసు శాఖలో 300 హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు.

పోలవరం ప్రాజెక్టులో కీలక పనుల కోసం అదనంగా నిధులు కేటాయించారు. హెడ్‌వర్క్స్‌లో గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు, ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరు చేశారు.

సాగునీటి అవసరాల దృష్ట్యా ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు 'జలధార' కార్యక్రమం చేపట్టాలని సీఎం ఆదేశించారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రపరచి భూగర్భ జలాలను పెంచాలని సూచించారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

గ్యాస్ కొరత రాకుండా మంత్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీఎం సూచించారు. గ్యాస్ కొరత కారణంగా కొందరు ఎలక్ట్రిక్ స్టవ్‌లకు మారుతున్నందున విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## దేశంలో తొలి ఎఐ క్యాంపస్‌గా బిట్స్ పిలానీ

### మంత్రి లోకేశ్‌తో బిట్స్ ప్రతినిధుల భేటీ

అమరావతి, నేటిధాత్రి:

రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న బిట్స్ పిలానీ క్యాంపస్ దేశంలోనే మొదటి ఎఐ క్యాంపస్‌గా ఉండబోతోందని ఆ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్కు తెలిపారు.

ఉండవల్లిలోని మంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో క్యాంపస్ నిర్మాణ ప్రణాళికలను ప్రతినిధులు వివరించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ వంటి ఆధునిక కోర్సులుఅందుబాటులో ఉంటాయని తెలిపారు.

రెండు దశల్లో 7 వేల మంది విద్యార్థులకు అవకాశం కల్పించేలా నిర్మాణాలు చేపడుతున్నామని వెల్లడించారు. వచ్చే ఐదేళ్లలో రూ.1000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపారు.

మందడం--వెంకటపాలెం మధ్య సీడ్ యాక్సిస్ రోడ్డుకు ఆనుకుని 70 ఎకరాల్లో ఈ క్యాంపస్ నిర్మాణం చేపట్టనున్నారు.



## హైదరాబాద్ వాసులకు మరో అర్బన్ పార్క్

- ●గుర్రంగూడ అటవీ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తింపు
- ●ఉత్తర్వుల జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, నేటిధాత్రి:

నగరవాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర పర్యావరణానికి పెద్ద పీట వేయనుంది. సుమారు 424 ఎకరాల 31 గుంటల భారీ విస్తీర్ణంలో ఈ అటవీ భూభాగం విస్తరించి ఉంది. తెలంగాణ ఫారెస్ట్ చట్టం-1967లోని సెక్షన్ 15 ప్రకారం.. పర్యావరణ, అటవీ శాఖ ఈ హోదాను కల్పించింది. ఈ భూముల్లోని సాహెబ్‌నగర్ కలాన్ గ్రామానికి చెందిన 102 ఎకరాలపై సుదీర్ఘ కాలంగా కోర్టులో వివాదం నడిచింది. దీనిని 'సాహెబ్‌నగర్ కలాన్ కేసు'గా పిలుస్తారు. చివరకు సుప్రీంకోర్టు అటవీ శాఖ వాదనను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడంతో ఆక్రమణదారుల నుంచి ఈ భూమికి విముక్తి లభించింది. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో? ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించే 'గ్రీన్ లంగ్ స్పేస్'గా దీనిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటకుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కుటుంబాలతో కలిసి వారాంతాల్లో సమయాన్ని గడిపేలా విశ్రాంతి ప్రదేశాలు, చిన్నారుల కోసం ప్లే ఏరియాలు రానున్నాయి. అడవుల ప్రాముఖ్యతను వివరించేలా నాలెడ్జ్ సెంటర్లను ఇక్కడ నిర్మించే అవకాశం ఉంది. రిజర్వ్ ఫారెస్ట్ హోదా రావడం వల్ల ఇక్కడ ఉన్న స్థానిక వృక్ష సంపద, జీవవైవిధ్యానికి చట్టపరమైన రక్షణ లభిస్తుంది. ఇకపై ఇక్కడ ఎలాంటి అనధికారిక నిర్మాణాలు లేదా ఆక్రమణలకు తావు ఉండదు. హైదరాబాద్ చుట్టుపక్కల ఇప్పటికే ఉన్న గజ్వేల్, శామీర్‌పేట వంటి అర్బన్ పార్కుల తరహాలోనే.. గుర్రంగూడ పార్క్ కూడా బిఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం, సాగర్ రోడ్ ప్రాంతాల వారికి ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

### డిమాండ్లతో కూడిన నోటీస్ ఇచ్చిన జెఎసి





హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉ


12లో


## భద్రకాళి ఆలయంలో ధర్మకర్తల పెత్తనం.. భక్తులకు ఇబ్బందులు





దేవాదాయ శాఖ మంత్రి ఇలాకాలో ధర్మం తప్పుతోందా..? భద్రకాళి ఆలయంలో ధర్మకర్తల పెత్తనంపై విమర్శలు

- ●అభివృద్ధిలో ఎమ్మెల్యేలు ముందుంటే.. అరాచకాలలో అనుచరగణం ముందా..? ఆలయ వ్యవహారాలపై చర్చ
- ●అధికారులకే ఇబ్బందులు పెడుతున్న ధర్మకర్తలు..? భద్రకాళి ఆలయంలో వివాదాలు
- ●పేరుకు ధర్మకర్తలు.. అమ్మవారి సాక్షిగా ముష్టి యుద్ధాలు..? ఆలయంలో ఉద్రిక్త పరిస్థితులు





వరంగల్, నేటిధాత్రి :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భద్రకాళి ఆలయంలో ధర్మకర్తల జోక్యం రోజురోజుకు మితిమీరుతున్నదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడిలో ఉద్యోగులు ఉన్నప్పటికీ, ధర్మకర్తల హడావుడి ఎక్కువై సాధారణ భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గుడిలో సేవలు చేయాల్సిన బాధ్యత ఉన్న ధర్మకర్తలు తమ విధులు పక్కన పెట్టి పెత్తనం చెలాయిస్తున్నారని, తమకు తెలిసిన వ్యక్తులను ప్రత్యేక దర్శనానికి పంపిస్తూ సామాన్య భక్తులను పక్కన పెట్టుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీని వల్ల గంటల తరబడి క్యూలో నిలబడే భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు, పసిపిల్లలతో వచ్చిన మహిళలకు కూడా నేరుగా దర్శనం కల్పించకుండా ఇబ్బందులు పెడుతున్నారని మహిళా భక్తులు వాపోతున్నారు. మరోవైపు రూ.100 టికెట్ తీసుకుని దర్శనానికి వెళ్లిన ఒక ఎన్ఆర్ఐ మహిళకు కేవలం ఒక్క క్షణం కూడా నిలబడనివ్వకుండా నెట్టివేయడంతో ఆమె గుడి సూపరింటెండెంట్‌తో వాగ్వాదానికి దిగిన ఘటన ఆలయంలో చర్చనీయాంశంగా మారింది. అనంతరం ఆమెను మళ్లీ దర్శనానికి పంపించినట్లు సమాచారం.

అలాగే ఆలయంలోని ఒక ధర్మకర్త గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బోనగాని యాదగిరి గౌడ్‌తో అమర్యాదగా మాట్లాడిన ఘటన పెద్ద గొడవకు దారి తీసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ఆలయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

"గుడిలో ఉద్యోగులు, అయ్యగారు, ధర్మకర్తలు అందరూ తమకు తెలిసిన వారినే ముందుగా తీసుకెళ్తున్నారు. సామాన్య భక్తుల పరిస్థితి ఎవరూ పట్టించుకోవడం లేదు" అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది ఉద్యోగులు జర్నలిస్టులకు కూడా దర్శనం అవకాశం కల్పించకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన భద్రకాళి ఆలయంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ధర్మకర్తల హడావుడికి చెక్ పెట్టి, సామాన్య భక్తులకు సౌకర్యంగా దర్శనం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

### ధర్మకర్తలా..? లేక గుడి యజమానులా..?

భక్తుల సేవ కోసం నియమించిన ధర్మకర్తలు కొన్నిసార్లు గుడి యజమానుల్లా

- ●భక్తుల ఆగ్రహం పెరుగుతోంది.. ధర్మకర్తల వ్యవస్థను రద్దు చేయాలనే డిమాండ్
- ●సేవకులుగా ఉండాల్సిన ధర్మకర్తలు.. యజమానుల్లా వ్యవహరిస్తున్నారనే విమర్శలు
- ●ఆలయం భక్తులదా.. లేక పరిచయాల రాజకీయాలదా..? ప్రత్యేక దర్శనాలపై ప్రశ్నలు
- ●భద్రకాళి ఆలయంలో హడావుడి.. ధర్మకర్తల జోక్యంపై భక్తుల అసంతృప్తి.
- ●గుడిలో సేవలకా..? పెత్తనానికా..? భద్రకాళి ఆలయంలో విమర్శలు.
- ●సామాన్య భక్తుల ఇబ్బందులు. భద్రకాళి ఆలయంలో ప్రత్యేక దర్శనాల రాజకీయాలు.
- ●గుడి దేవుడిది.. దర్శనం మాత్రం పరిచయాలదా..?
- ●సేవ చేయాల్సిన ధర్మకర్తలు.. పెత్తనం ఎందుకు..?
- ●గంటల క్యూలో భక్తులు.. నిమిషాల్లో దర్శనం పరిచయస్తులకు..!
- ●భక్తుల విశ్వాసానికి ఆలయం.. అధికార ప్రదర్శనకు కాదు.
- ●ప్రత్యేక దర్శనాలు భక్తులకా..? లేక పరిచయాల రాజకీయాలకా..?

### ●ధర్మకర్తలు సేవకులా..? లేక గుడి యజమానులా..?

వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయ పరిపాలనను పర్యవేక్షించి భక్తులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, కొందరు ధర్మకర్తలు తమ పరిచయస్తులను ప్రత్యేక దర్శనాలకు పంపిస్తూ సామాన్య భక్తులను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.

గంటల తరబడి క్యూలో నిలబడే భక్తులు ఇబ్బంది పడుతుంటే, పరిచయాల ఆధారంగా కొందరికి వెంటనే దర్శనం కల్పించడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ధర్మకర్తల పని సేవ చేయడం గానీ, పెత్తనం చెలాయించడం కాదని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

ఆలయాలు భక్తుల విశ్వాసానికి ప్రతీకలు. అలాంటి పవిత్ర స్థలాల్లో అధికార ప్రదర్శనలు కాకుండా, భక్తులకు గౌరవంగా దర్శనం కల్పించే విధంగా వ్యవహరించాలని భక్తులు కోరుతున్నారు. ధర్మకర్తలు అసలు ఏం చేయాలి..? ఏం చేయకూడదు..?

### చేయాల్సినవి....

ఆలయ పరిపాలన సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలి. భక్తులకు సౌకర్యంగా, గౌరవంగా దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆలయ ఆస్తులు, హుండీ ఆదాయం, విరాళాల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చూడాలి. పూజలు, సేవలు ఆగమ శాస్త్రం ప్రకారం జరుగుతున్నాయా అని పర్యవేక్షించాలి. గుడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బందికి మార్గనిర్దేశం చేయాలి. ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన సదుపాయాలపై దృష్టి పెట్టాలి.

### చేయకూడనివి.....

గుడిలో పెత్తనం చెలాయించడం. తమకు తెలిసిన వ్యక్తులకు మాత్రమే ప్రత్యేక దర్శనాలు కల్పించడం. సామాన్య భక్తులను క్యూలైన్‌లో ఇబ్బంది పెట్టడం. ఆలయ సిబ్బంది పనుల్లో అనవసర జోక్యం చేసుకోవడం. గుడి ప్రాంగణంలో గొడవలు, వాగ్వాదాలకు కారణం కావడం. భక్తులను అవమానించేలా మాట్లాడడం లేదా ప్రవర్తించడం.

### ముఖ్యంగా:....

ధర్మకర్తలు గుడిలో అధికారం చూపేందుకు కాదు, భక్తులకు సేవ చేయడానికి ఉంటారు. ధర్మకర్తల వ్యవహారం వల్ల భక్తులు ఇబ్బంది పడితే అది ఆలయ ప్రతిష్ఠకే మచ్చగా మారుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కోహిర్ 10వ తరగతి పరీక్షల ఏర్పాట్లను ఎంఇఒ పరిశీలించారు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహిర్ మండలంలో ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరగనున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ జాకీర్ హుస్సేన్ తెలిపారు. శుక్రవారం పరీక్షా కేంద్రాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయని, విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

# తొట్టెల శుభకార్యంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని పద్మశాలి భవన్ లో శుక్రవారం మధ్యాహ్నం మధుసూదన్ గారి కుమారుని డోలారోహణము శుభకార్యం లో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితో పాటు పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధన్ దోమల పండరి జనరల్ సెక్రెటరీ పద్మ రమేష్ బిజీ సందీప్ మొహమ్మద్ ముబీన్ మహమ్మద్ సిరాజ్ తదితరులు ఉన్నారు,

# సింగరేణిలో సెక్యూరిటీ గార్డ్ పోస్టులు భూనిర్వాసితులకు ఇవ్వాలి

▸▸ భూ నిర్వాసితుల కమిటీ మెంబర్ బౌతు విజయ్ కుమార్ డిమాండ్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి సింగరేణిలో సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు భూపాలపల్లి ఏరియా సింగరేణి మైన్స్ లో (ఓసి సెక్టర్ 1) ఓసి సెక్టర్ 2 లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు ఇవ్వాలని భూ నిర్వాసితుల కమిటీ మెంబర్ బౌతు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పోస్టులను ప్రవేశపెట్టినప్పటి నుండి భూ నిర్వాసితులకు కాకుండా బయటి వ్యక్తులకు స్థానికేతరులకు కాంట్రాక్టర్లు డబ్బులు తీసుకొని అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుండి అయినా స్థానికంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు మాత్రమే ఈ సెక్యూరిటీ గార్డ్ పోస్టులు ఇవ్వాలి స్థానికేతరులను వెంటనే తొలగించాలని ఒకవేళ ఈ యొక్క పోస్టులను భూమిర స్థితిలో కాకుండా బయట వ్యక్తులకు డబ్బులు తీసుకొని పెట్టినచో కోర్టుకు వెళ్లి భూమిపై న్యాయం జరిగే విధంగా చేస్తామని భూ నిర్వాసితుల కమిటీ మెంబర్ బౌతు విజయ్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు.

# చందానగర్ డివిజన్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు: పాల్గొన్న బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ నవత రెడ్డి



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం మరియు వేముకుంట బస్తీలలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడింది. బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మరియు మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో భవానిపురం వీకర్ సెక్షన్ బస్తీలో ఉన్న మజీద్ ఏ గౌసియా మరియు వేముకుంట బస్తీలో ఉన్న మొహమ్మదీయా మజీద్‌ల వద్ద విడివిడిగా ఈ ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెండు బస్తీలకు చెందిన ముస్లిం మైనారిటీ సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక ప్రార్థనల అనంతరం విందు ఆరగించారు. ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. బస్తీల్లోని ముస్లిం సోదరులందరితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని, అందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ప్రముఖులు మొయినుద్దీన్, అల్తాఫ్, అఖిల్, శభనా, బాబా, ప్రకాష్, గౌస్, ప్రమోద్, అంజి, శేఖర్, మల్లేష్ యాదవ్, ఉపేందర్, బాల కృష్ణ యాదవ్, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సి.ఆర్ నగర్ బాంబుల గడ్డలో నూతన రేషన్ షాప్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రేషన్ షాప్ ను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా సి.ఆర్ నగర్ భూపాలపల్లి నివాసులకు ప్రత్యేకంగా రేషన్ షాప్ లేకపోవడం వల్ల ఇబ్బందులను గుర్తించి రేషన్ షాప్ ను మంజూరు చేసాం గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులు ఇవ్వడమే గాక సన్న బియ్యం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారము లబ్ధిదారులకు రేషన్ బియ్యం సరుకులు సక్రమంగా పంపిణీ చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ఆర్ టి ఐ సభ్యులు సుంకరి రామచంద్రయ ఆర్ డి ఓ హరికృష్ణ, తాసిల్దార్ శ్రీనివాస్ 3వ వార్డు సి ఆర్ నగర్ కౌన్సిలర్ ఎర్రవెల్లి అరుణ్ కుమారు గృహ నిర్మాణ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ స్కూల్లో స్వయం పాలన.



**రామాయంపేట, నేటిధాత్రి:** రామాయంపేట పట్టణంలోని శ్రీ విద్యానికేతన్ స్కూల్లో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 3,4వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది. డీఈవోగా నిరీక్షన్, ఎంఈఓ గా లక్ష్మి తనిష్క, హెచ్ఎం గా నిహస్వి వ్యవహరించారు. విద్యార్థుల ప్రతిభను చూసి పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీ నర్సింలు, వైస్ ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అదేవిధంగా తమ విద్య బోధన ఉంటుందని తెలిపారు.

# పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది



▸▸ రామాయంపేటలో "ఫ్రైడే డ్రై డే"తో చైతన్యం..

**రామయంపేట, నేటిధాత్రి:** ఒక చిన్న నిర్లక్ష్యం... ఒక చిన్న చెత్త ముద్ద... కానీ దాని వల్ల పుట్టే వ్యాధులు మాత్రం పెద్దవే. ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉండాలని గుర్తుచేస్తూ రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య స్వయంగా ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించారు. "మన ఇంటి ముందు శుభ్రతే... మన కుటుంబ ఆరోగ్యానికి మొదటి మెట్టు" అంటూ ప్రజల్లో చైతన్యం నింపారు. రామాయంపేటలో ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య స్వయంగా ఆయా వార్డుల్లో



ఇంటింటికి వెళ్లి ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఇళ్ల చుట్టూ చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు నివారించాలంటే పరిశుభ్రతే ప్రధాన ఆయుధమని ఆమె తెలిపారు. "మన ప్రాంతాన్ని మనమే కాపాడుకోవాలి... ఆరోగ్యంగా జీవించాలంటే పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి" అని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆర్పీలు కలిసి కాలనీల్లో తిరుగుతూ చెత్త తొలగింపు, డ్రైనేజీల పరిశుభ్రత, నిల్వ నీరు లేకుండా చూసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి శుభ్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్, అధికారులు సిబ్బంది, ఆర్పీలు, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం....





**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం. చిన్న.లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగింది. నూతన గృహప్రవేశం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామంలో. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా. గ్రామంలోని .అనసూయ. చంద్రయ్య. ఇల్లు నిర్మాణంపూర్తి చేసుకోగా ఈరోజు గృహప్రవేశం చేసుకున్నారు. గృహప్రవేశానికి. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్. నేరెళ్ల నరసింహ గౌడ్. చేతుల మీదుగా రిబ్బన్. కట్.చేసి. లబ్ధిదారులకు.గృహ.ప్రవేశి. చేయించినారు. లబ్ధిదారులకు. అనసూయ. చంద్రయ్యలకుశుభాకాంక్షలు తెలుపుతూ. కేకే .మహేందర్రెడ్డి చిరు.కానుక పంపించారు. వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు. ఇందుకుగాను లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. నియోజవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. జలగం ప్రవీణ్. జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు. మునిగలరాజు. మీరాల శ్రీనివాస్ యాదవ్. నారా గౌడ్. రవీందర్ రెడ్డి. మహిళలు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాటమయ్య కిట్లు గౌడన్నలకు సంజీవని



▸▸ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్

▸▸ కాటమయ్య కిట్ల విధానం పట్ల గీత కార్మికులకు శిక్షణ

**నర్సంపేట, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా గౌడన్నలకు అందించే కాటమయ్య కిట్లు సంజీవనిలాంటివని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్ అన్నారు. కల్లుగీత కార్మికులు తాటి చెట్లు ఎక్కేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గాను కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ నేపథ్యంలో నర్సంపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని గీత కార్మికులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. చుక్క రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడన్నలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య కిట్లతో సురక్షతంతో పాటు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. కాటమయ్య కిట్ల వినియోగం ద్వారా తాటి చెట్లెక్కే సమయంలో గౌడన్నలకు సురక్షితంగా పని చేసే అవకాశం లభిస్తుందని, ప్రమాదాలు తగ్గి మంచి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వాలు గీత కార్మికుల రక్షణ, ఇబ్బందులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనదికాలంలోనే సీఎం ఏనుముల



రేవంత్ రెడ్డి గౌడన్నల రక్షణ కోసం ఈ కాటమయ్య కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు దుగ్గొండి మండల కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని కాటమయ్య కిట్లపై ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని చుక్క రమేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఏబీసీ డిఓ ధర్మంత్ వీరన్న, ఎక్సైజ్ కానిస్టేబుల్ కె నాగరాజు, సంక్షేమ వార్డెన్స్ నరేందర్, రాకేష్, ట్రైనర్స్ నర్సయ్య, గురువయ్య, సత్య నారాయణ, శ్రీనివాస్, దుగ్గొండి గౌడ సంఘం అధ్యక్షులు గైని భాస్కర్ గౌడ్, మల్లంపల్లి అధ్యక్షులు దొనికల సదానందం గౌడ్, ఉపాధ్యక్షుడు కక్కెర్ల ఆనందం గౌడ్, లక్ష్మీపురం అధ్యక్షులు శరత్ గౌడ్, మహమ్మదాపురం అధ్యక్షులు చింత బాబు గౌడ్, వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

# బాలాజీ రెడీ మిక్స్ ను సందర్శించిన షైనీ స్కూల్స్ విద్యార్థులు




**భూపాలపల్లి, నేటిధాత్రి:** గణపురం మండలం గాంధీనగర్ సమీపంలో గల రెడ్డి మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ ఇండస్ట్రియల్ టూర్లో భాగంగా భూపాలపల్లికి చెందిన షైనీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ భానుచందర్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పుస్తకాల చదువులకే పరిమితం కాకుండా ఇలాంటి పరిశ్రామిక పర్యాటకనకు వెళ్లినట్లయితే వారికి పరిశ్రమలలో యంత్రాల పనితీరు ఉత్పత్తి ప్రక్రియ భద్రత ప్రమాణాలు ప్రత్యక్షంగా చూసి నేర్చుకుంటారు అని వివరించారు విద్యార్థులను జనరేషన్ లో యువత ఉద్యోగాలు చేయకూడదు ఉద్యోగాలు ఇచ్చే స్థితిలో ఉండాలని అన్నారు ఈ ప్లాంట్ సందర్శనకు విద్యార్థులతో పాటుగా పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి ఇన్చార్జ్ ఏం రాజేష్ కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# హన్మకొండ జిల్లా టీజీసీఏ అధ్యక్షుడిగా బొల్లె మధుకర్ ఏకగ్రీవ ఎన్నిక



**హన్మకొండ, నేటిధాత్రి:** తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (టీజీసీఏ) హన్మకొండ జిల్లా నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మంద శ్యామ్ పర్యవేక్షణలో ఈ ఎన్నిక ప్రక్రియ జరిగింది. టీజీసీఏ హన్మకొండ జిల్లా అధ్యక్షుడిగా బొల్లె మధుకర్ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంట్రాక్టర్లందరి సమక్షంలో చర్చించి, పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని గురుకుల కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లులు, ఇతర ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఈ కమిటీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు కాంట్రాక్టర్లు, సంఘం ప్రతినిధులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ పరికరాలు...



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం లో పలు గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయశీకు సంబంధించిన పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని గ్రామాలకు చెందిన రైతులకు . గడ్డి కట్టలు కట్టే .మిషిన్లు అంది ఇవ్వడం జరిగిందని. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై యంత్రాలు ఇవ్వడం జరిగిందని. ప్రభుత్వపరంగా అందించే 50 శాతం సబ్సిడీపై లబ్ధిదారులకు అందించడం జరిగిందని. ఈ సందర్భంగా తెలియజేస్తూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో. సబ్సిడీపై అందిస్తున్న రుణాలు ను పరికరాలను. అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రత్యేక పథకాలు తీసుకొచ్చి రైతే రాజుగా పథకాలు తీసు.కువచ్చిందని .వీటిని. వ్యవసాయంపై సబ్సిడీ రుణాలు తీసుకొనిరైతులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందులో లబ్ధిదారులు.తొంటి కవిత. అంకిరెడ్డి పల్లె. మ్యాధరవేణి. కన్నయ్య అంకుసాపూర్. పాలిటీ అనిల్ అంకుసాపూర్. నాయిని కమలాకర్ రావు చీర్లవంచ. గ్రామాలకు చెందిన రైతులకు 50% సబ్సిడీపై స్థబలర్ అందివ్వడం జరిగిందని. మాకు ఇట్టి సబ్సిడీ రుణాలు తో. పరికరాలు కొనుగోలు చేయడానికి. సహకరించిన.ప్రభుత్వ పెద్దలకు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో. వ్యవసాయ. అధికారులు. సిబ్బంది.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. మండేపల్లి సర్పంచ్ గాదగోని సాగర్. ఏఎంసి. డైరెక్టర్లు .శ్రీనివాస్.రెడ్డి. కల్లేపల్లి తిరుపతిరెడ్డి.ఆరేపల్లిబాలు. పొన్నాల.పరశురాములు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగలరాజు.మిర్యాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వం తన రెండున్నరేళ్ల పాలనలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని హరీశ్ రావు విమర్శించారు...వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వమే (బి.ఆర్.ఎస్) మళ్ళీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.**
**జహీరాబాద్‌లోని ఒక స్థానిక గౌరీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పార్టీ ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేశారు...తమ ప్రభుత్వ హయాంలో మైనార్టీల కోసం చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, ప్రస్తుత పాలనపై అసంతృప్తి వ్యక్తం చేశారు.**



**జహీరాబాద్,నేటిధాత్రి:**కాంగ్రెస్ ప్రభుత్వం తన రెండున్నరేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.హౌగురువారం స్థానిక గౌరీ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన పార్టీ ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హౌఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.హౌతమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అన్ని కార్యక్రమాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని, మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు.హౌతమ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన మైనారిటీ గురుకులాలు నేడు మంచి ఫలితాలను ఇస్తున్నప్పటికీ, ఉపాధ్యాయుల కొరత, భవన అద్దె చెల్లించకపోవడం, ప్రాథమిక సౌకర్యాల కొరత కారణంగా విద్యార్థులు టీసీలు తీసుకొని అనేక మైనారిటీ రెసిడెన్షియల్ హాస్టళ్లను వదిలి వెళ్తున్నారని, ఇది కాంగ్రెస్ పార్టీ పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు.హౌజహీరాబాద్ పట్టణంలో మైనారిటీల కోసం స్మశాన వాటిక, మినీ హజ్ హౌస్, షాదీ ఖానా పనులను తమ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి ప్రారంభించినప్పటికీ, ఈ ప్రభుత్వం ఆ పనులను అకస్మాత్తుగా నిలిపివేసి, నిధులను ఇతర పథకాలకు మళ్లించడం ద్వారా మైనారిటీలను విస్మరిస్తుందని మరోసారి నిరూపించిందని ఆయన అన్నారు.హౌఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్యరావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ శివకుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నామా రవికిరణ్, ఇంటి గౌరి, జియాగౌరి, గోరేమియా సికందర్, యాకూబ్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన మాటతో ఓడిన ప్రజల మధ్యనే ఉండి సేవ చేస్తాను



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ మున్సిపల్ 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వార్డు ఇంచార్జ్ పి. అరవింద్ జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డులో పారిశుద్ధ్య లోపంతోని మురికి కాలువలు నిండుకుండ లాగా మారి అందులో విపరీతమైన దోమలు దుర్వాసనలు వెదజల్లుతూ ప్రజా ఆరోగ్యాలకు ఇబ్బంది కలుగుతుంటే అ అవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అరవింద్ దృష్టికి ప్రజలు తీసుకెళ్లినారు ఇందుకు స్పందించిన అరవింద్ పురపాలక సంఘం అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాడు పరిస్థితి వివరించడంతో వెంటనే స్పందించిన జహీరాబాద్ పరిపాలన సంఘం మున్సిపల్ కమిషనర్ జైతురాం నాయక్ సిబ్బందితో చెప్పి వార్డులో ఉన్న మురికి కాలువలు చెత్తకుప్పలు తొలగించి పిచ్చి త్వరలో మురికి కాలువలలో దోమల మందులను పిచికారి చేస్తామని అదేవిధంగా వీధి కుక్కలు పందులు లేకుండా చూస్తామని వాడి ఇంచార్జ్ అరవింద్ గారికి హామీ ఇచ్చారు ఇందుకు సంతోషించిన 19వ వార్డు ప్రజలు అరవింద్ గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసినారు ప్రజలతో మాట్లాడుతూ అరవింద్ నేనెప్పుడూ ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉంటాను మన వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తేవాలని నాతో అయినంత వరకు సమస్యలను పరిష్కరిస్తారని నాతో కానీ యెడల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కచ్చితంగా ప్రజా సమస్యలు తీరేలా చూస్తానని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి ప్రజా ప్రభుత్వమని తెలిపినారు,

# ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న


**రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ...రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాఎసిద్దం.ఉజ్వల్ రెడ్డి**



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ :పట్టణంలోని 12 వార్డు(గడి)కి చెందిన రవి ఆహ్వానం మేరకు శుక్రవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాఎసిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు.వారికి ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు రవి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలతో పాటు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,12వార్డు ఇంచార్జి ఇనాయత్,కౌన్సిలర్ అరుణ్ కుమార్,14వార్డు ఇంచార్జి రాజ్ కుమార్,నరేష్ బబ్లూ,నర్సింహా యాదవ్,మోహీన్,పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు.హౌ ఎస్ఐ సందర్శించారు.

**ఎస్ఐ క్రాంతి కుమార్ పటేల్**



**జహీరాబాద్,నేటిధాత్రి:**సమాజంలో రోడ్డు భద్రతను పెంచే ప్రయత్నంలో భాగంగా, ప్రమాదాలను నివారించడానికి కెవి స్కూల్ జంక్షన్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల కృష్ణపూర్ రోడ్ ప్రాంతాలలో కొత్త స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.హౌఈ కొలత వాహనాల వేగాన్ని నియంత్రిస్తుంది మరియు పాదచారులు మరియు విద్యార్థుల భద్రతను మెరుగుపరుస్తుంది.హౌకొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు.హౌకెవి స్కూల్ జంక్షన్, కృష్ణపూర్ రోడ్.హౌరోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు భద్రతను పెంచడం.హౌస్థానిక నివాసితులు మరియు వాహనదారుల భద్రతను పెంచడానికి ఈ నవీకరణ ఒక ముఖ్యమైన ఝరాసంగం. పోలీస్ స్టేషన్ ఎఫ్ఐ క్రాంతికుమార్ పటేల్ అన్నారు


# చియా విత్తనాల సాగులో విజయం సాధించిన జహీరాబాద్ రైతు





**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ : పట్టణానికి చెందిన ప్రగతిశీల రైతు, బిజెపి నాయకుడు రమేష్ రెడ్డి బసంతపూర్ వ్యవసాయంలో కొత్త పంటలను ప్రవేశపెట్టడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.హౌఇటీవల, అతను తన పొలంలో చియా విత్తనం (సబ్జా) సాగు చేయడంలో విజయం సాధించాడు.హౌతక్కువ ఖర్చుతో పండించగల ఈ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, దీనివల్ల రైతులు మంచి ఆదాయం పొందే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.హౌజహీరాబాద్ ప్రాంతంలో డ్రాగన్ ఫ్రూట్ సాగును ప్రోత్సహించడంలో రెడ్డి ఇప్పటికే గుర్తింపు పొందారు, అక్కడ చాలా మంది రైతులు అతని పద్ధతులను చూసి డ్రాగన్ ఫ్రూట్ సాగును ప్రారంభించి మంచి లాభాలను పొందారు.హౌఇప్పుడు, అతను మరొక కొత్త ప్రయోగంగా చియా విత్తనాలను విజయవంతంగా పండిస్తున్నాడు.హౌచియా గింజలు ప్రస్తుతం ఆరోగ్యకరమైన ఆహారాలలో ప్రముఖ స్థానాన్ని కలిగి ఉన్నాయి.హౌచియా విత్తనాలలో ఫైబర్, ప్రోటీన్ మరియు ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండటం వల్ల, వాటిని ఆరోగ్య ఆహారాలు మరియు పానీయాలలో విస్తృతంగా ఉపయోగిస్తారు.హౌఫలితంగా, ఈ విత్తనాలకు మార్కెట్‌లో రోజురోజుకూ డిమాండ్ పెరుగుతోంది.హౌఈ సందర్భంలో, రైతులు సాంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న కొత్త పంటలను పండించాలని రమేష్ రెడ్డి సూచిస్తున్నారు.హౌతక్కువ నీటి వినియోగం అవసరమయ్యే చియా సాగు రైతులకు లాభదాయకంగా మారే అవకాశం ఉందని ఆయన గుర్తించారు.హౌరమేష్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయోగాత్మక వ్యవసాయం స్థానిక రైతులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.హౌచియా పంట సాగు పద్ధతుల గురించి తెలుసుకోవడానికి చాలా మంది రైతులు ఇప్పటికే అతని పొలాన్ని సందర్శిస్తున్నారు.

# సబ్ స్టేషన్ లో రికార్డులు పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం దిగ్వల్ సబ్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్న ఎమ్మెల్యేలు మాణిక్ రావు, చింత ప్రభాకర్ ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు 24గంటల పాటు విద్యుత్ ఇస్తున్నట్లు అసెంబ్లీ లో పేర్కొన్నారు, రైతులకు కేవలం 12గంటల విద్యుత్ సరఫరా జరుగుతోందని స్పష్టం చేశారు. ఆ విద్యుత్ సరఫరా లో సైతం పలుమార్లు ట్రిప్ అవుతోందని, లైన్ బ్రేకింగ్, ఎల్ సి ల పేరిట అంతరాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక రైతుల పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ సబ్ స్టేషన్ లాగ్ బుక్ లో సాయంత్రం 4గంటలకు త్రి ఫేస్ కరెంటు తీసేస్తే తెల్లారి 3గంటలకు ఇస్తున్నారని అయినా అధికారులు, ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు పేర్కొనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ల మొత్తాన్ని తమ హయాంలో ఉన్న 4,900రూపాయలు ఉన్న డీడీ మొత్తాన్ని 9700రూపాయలకు పెంచారని, ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం అని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం లో వేలాది కొత్త విద్యుత్ కనెక్షన్ లు పెండింగ్ లో ఉన్నాయని స్టోర్ లలో మెటీరియల్ లేదని, కాలిన ట్రాన్స్ఫార్మర్ విషయం లో రైతులపై భారం మోపుతున్నారని, లోడ్ ఎక్కువ ఉన్న చోట్ల అదనపు డి టీ ఆర్ లు లేవని తెలిపారు. బ్యాంకు లను, ఆర్థిక సంస్థలను మోసం చేయడానికి కొత్త డిస్కమ్ ను ఏర్పాటు చేస్తున్నారాని, ఉన్న రెండు డిస్కమ్ లను 56వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి,సప్తాలపాలు చేసి కొత్త డిస్కమ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. సమ్మె చేస్తున్న 19647 మంది ఆర్టిజాన్ లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్ ల సమ్మెకు మద్దత్తు పలుకుతున్నామని, మృతి చెందిన ఆర్టిజన్ ల పిల్లల విద్యార్హతలకు తగ్గట్టు గా ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.

# వంట గ్యాస్ కరువు,సిరిసిల్ల ప్రజలకు బరువు

**ప్రజలకు అందని గ్యాస్ సరఫరా....గ్యాస్ కరువుతో కొన్ని చోట్ల పలు వ్యాపార సంస్థలు, హోటల్లు నిలిపివేత..వెయ్యిల్లో బ్లాక్ దందాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు....ఏజెన్సీలకు సరఫరా గ్యాస్ కంపెనీలు ఆలస్యం**



**సిరిసిల్ల టౌన్,నేటిధాత్రి:**సిరిసిల్ల పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో వంట గ్యాస్ కొరత తీవ్రంగా నెలకొంది. పట్టణ కేంద్రంలోని పలు గ్యాస్ ఏజెన్సీలు సరఫరాను సక్రమంగా అందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్యాస్ సిలిండర్లు గోదాముల్లో ఉన్నప్పటికీ సామాన్య ప్రజలకు అందకుండా సరఫరా నిలిపివేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు వంట గ్యాస్ కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత నెలలో సిలిండర్ 925 /-రూపాయలు ఉండేది నేడు సుమారు 985/- గా ఉంటూ 60 రూపాయలు అదనపు గా ఈ నెలలో పెరిగిందని ఆరోపిస్తున్నారు. సమయంలో కొందరు ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లను ఇతర వ్యాపార సంస్థలకు అధిక ధరలకు విక్రయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లు బ్లాక్‌లో వెయ్యి రూపాయలకు పైగా విక్రయించబడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే బ్లాక్ మార్కెట్ దందాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.పలు రకాల ఏజెన్సీ అడగగా.. పై నుండి వచ్చే గ్యాస్ సరఫరా నాలుగు రోజులకు ఒకసారి లోడింగ్ వస్తుందని అంతే కాకుండా, ప్రజలు తమ అవసరాలకు అనుగుణంగా ఒకేసారి వంట గ్యాస్ బుకింగ్ చేసుకుంటూ ఎక్కువగా నిలువ ఉంచుకోవడం ద్వారా నిజంగా వంట గ్యాస్ లేని అటువంటి వారికి ఇబ్బంది కొరత ఏర్పడుతుందని తెలిపారు.

# పరీక్ష కేంద్రాల వద్ద అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి**



**దుగ్గొండి,నేటిధాత్రి:**ఈనెల 14 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్న పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకానునట్లు ఈ నేపథ్యంలో ఆయా కేంద్రాల వద్ద నిబంధనలకు విరుద్ధంగా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి హెచ్చరించారు. పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు ఉంటుందని అలాగే ఎగ్జామ్ సెంటర్ లకు సమీపంలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లను తెరువకూడదని తెలిపారు.పరీక్ష రాసే సమయంలో విద్యార్థులను మాస్ కాపీయింగ్ చేసేందుకు గాని ఎవరికైనా బయట వ్యక్తులు సపోర్ట్ చేయడానికి వస్తే, వారి వల్ల ఎగ్జామ్ రాసే వాళ్ళు కూడా ఇబ్బంది పడాల్సినవస్తుందని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిపిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై రావుల రణధీర్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**జహీరాబాద్,నేటిధాత్రి:**తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయుల పిఆర్సి పెండింగ్ డీలను చెల్లించేలా అసెంబ్లీలో లేవనెత్తాలని సంఘం నాయకులు ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి తెలిపారు.

# జోరుగా సాగుతున్న న్యాల్కల్ ఎన్హెచ్-50 విస్తరణ పనులు



**జహీరాబాద్,నేటిధాత్రి:**న్యాల్కల్ మండల పరిధిలోని డప్పూర్ గ్రామ శివారులో జాతీయ రహదారి-50 విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. నిజాంపేట్ నుంచి నారాయణఖేడ్ మీదుగా కర్ణాటకలోని బీదర్ వరకు వెళ్లే ఈ మార్గాన్ని కేంద్ర ప్రభుత్వం సుమారు ₹12 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర రెండు లేన్లుగా అభివృద్ధి చేస్తోంది. ఈ పనులు పూర్తయితే తెలంగాణ-కర్ణాటక మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. అధికారులు వాహనదారులను జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు.

# దేశం మెచ్చే స్థాయిలో ఎదగాలి

**వనవాసీ నిర్వహణలో దాతల సహకారం మరువలేనిది వనవాసీ గౌరవ సలహాదారు బివిఎస్ఎల్**



**చర్ల,నేటిదాత్రి:** విద్యార్థులను సంస్కారవంతమైన వారిగా తీర్చిదిద్దుతూ చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలను అలవరుస్తున్నామని వనవాసీ కల్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు అన్నారు గుమ్మడి మదుసూదన్ రావు జ్ఞాపకార్థం ఆయన సతీమణి శ్రీదేవి విద్యార్ధి నిలయంకు పరుపులు స్టీల్ డ్రమ్ లను అందచేసారు ఈ సందర్భంగా నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నర్సింహారావు ప్రసంగించారు నిరుపేద ఆదివాసీ విద్యార్థులను ఇక్కడ చేర్పించి వారికి వసతితో పాటు విద్యను అందచేసి భవిష్యత్ కు బంగారుబాట వేస్తున్నామని వెల్లడించారు వనవాసీ సంస్థ దాతల సహకారంతో నడుస్తుందని దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు ఇందుకు నిలయ కమిటీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు వనవాసీ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ గిరిజన వికాసం కొరకు దేశ వ్యాపితంగా సంస్థ విద్యార్ధి నిలయాలతో పాటు గ్రామాలలో విద్యా కేంద్రాలను నిర్వహిస్తోందని వెల్లడించారు శ్రీదేవి మాట్లాడుతూ వనవాసీ సంస్థకు తనవంతు సహకారం అందచేస్తానని, విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరమని అన్నారు వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యులు శివరాజు కిషోర్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, సుధీర్ పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**



**నర్సంపేట,నేటిధాత్రి:**ఈనెల 14 నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లోకిరాన్ని రానున్నదని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హన్మకొండ జిల్లాలో 64 పరీక్షా కేంద్రాలు ,వరంగల్ జిల్లా 47, జనగామ జిల్లాలో 39 మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో ఈనెల 14 శనివారం నుండి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు.పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఈస్ట్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163, (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు 14 తేది నుండి ఏప్రిల్ 16 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు. ఈ పరీక్షల సమయంలో ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ అంకిత్ కుమార్ హెచ్చరించారు.

# బ్యాడ్మింటన్ లో రాణిస్తున్న సింగరేణి యువ కిరణం

**జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ధారావత్ ధనుష్**




**మంచిర్యాల,నేటిధాత్రి:**బ్యాడ్మింటన్ పోటీలలో రాణిస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ధారావత్ ధనుష్ 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టేట్ లెవల్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ 2025–26 – అండర్-17 బాలురు,బాలికల షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు మార్చి 11 నుండి 12 వరకు ఎన్9 బ్యాడ్మింటన్ అకాడమీ, సంగారెడ్డి (మెదక్ జిల్లా)లో నిర్వహించబడ్డాయి.ఈ పోటీల్లో మంచిర్యాల జిల్లాకు చెందిన ధారావత్ ధనుష్ విశిష్ట ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారుల మధ్య జరిగిన ఈ పోటీల్లో ధనుష్ అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను చాటుకున్నాడు.కఠినమైన శ్రమ,పట్టుదలతో నిరంతరం సాధన చేస్తూ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం విశేషం.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్–2025 బ్యాడ్మింటన్ పోటీల్లో కూడా ధనుష్ రెండు పతకాలు సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించుకున్నాడు.వరుస విజయాలతో అతను జిల్లాకు గర్వకారణంగా నిలుస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగే క్రీడా కారుడిగా గుర్తింపు పొందుతున్నాడు.ధనుష్, సింగరేణి ఎస్టిపిపి లో డీజీఎం (ఈ&ఎం)గా పనిచేస్తున్న ధారావత్ పంతుల కుమారుడు తన కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయంతో ధనుష్ తన కుటుంబానికి మాత్రమే కాకుండా మంచిర్యాల జిల్లాకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చాడు.ఈ విజయం సింగరేణి సంస్థ, ఎస్టిపిపి,సింగరేణి కుటుంబ సభ్యులకు గర్వకారణంగా నిలిచింది.వరుస మెడల్స్ సాధిస్తూ రాణిస్తున్న ధనుష్ ను చూసి కోచ్ నరేందర్,హైదరాబాద్ లోని గరుడ బ్యాడ్మింటన్ అకాడమీ మేనేజ్మెంట్ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.జాతీయస్థాయి అండర్ 17 బ్యాడ్మింటన్ పోటీలు ఏప్రిల్ 16 నుండి ఢిల్లీలో జరగబోయే పోటీలో ధనుష్ పాల్గొని రాష్ట్రానికి ప్రాతినిధ్యం వ్యవహరించనున్నాడు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పోర్ట్స్ ఆఫీసర్ యాకూబ్,మంచిర్యాల జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సుధాకర్ ధనుష్‌ను అభినందించారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**34 కేంద్రాల్లో ఏర్పాట్లు...పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి...హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317**

**జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్....**



**సిరిసిల్లటౌన్,నేటిధాత్రి:**ఈ నెల 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.34 కేంద్రాల్లో పరీక్షలు..పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్(బాయ్స్) గంభీరావుపేట (వొకేషనల్), జడ్పీ హైస్కూల్(బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.144 సెక్షన్ అమలు..పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. పర్యవేక్షణకు బృందాలు..పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు. ప్రశాంతంగా పరీక్షలు రాయాలిపదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయనికంటే ముందే చేరుకోవాలి

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు.కవిత.జన్మదిన వేడుకలు..




**తంగళ్ళపల్లి నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎంపీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ జాగృతి కార్యకర్తల. ఆధ్వర్యంలో. కల్వకుంట్ల కవిత. జన్మదిన వేడుకలను నిర్వహిస్తూ కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. కల్వకుంట్ల కవిత. భవిష్యత్తులో .రాజకీయశీగా. ఇంకా ఎన్నో ఉన్నత పదవులు . పొందాలని ఆకాంక్షిస్తూ. ఆమె రాజకీయంగా చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు పిల్ల పాపలతో కలకాలం సుఖంగా ఉండాలని ఈ సందర్భంగా జాగృతి అధ్యక్షులు కవితకు. జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించా మనీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. తెలంగాణ .జాగృతి .నాయకు రాళ్లు. చెరుకుపల్లి శైలజ. కలికోట దేవేంద్ర తో పాటు పలువురు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ప్రజలు ఉత్సాహం భరితంగా పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన భూమి పూజా కార్యక్రమం

**అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి... మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**



**కేసముద్రం,నేటిధాత్రి:**కాట్రపల్లి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు , భూమి పూజ చేయడం జరిగింది, సందర్భంగా వారు మాట్లాడుతూ కాట్రపల్లి గ్రామంలో ఎన్నో రోజుల నుండి కష్టపడి అంబేద్కర్ విగ్రహ ని ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షతో ముందుకు వెళుతున్న యువతను ప్రోత్సహిస్తూ భారత రాజ్యాంగ



నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేసుకొని ఆ మహనీయుడిని నిత్యం స్మరించుకుంటూ భావితరాలకు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా నిలిపేందుకు సంకల్పించినందుకు కాట్రపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను అభినందిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి ఈ దేశ ప్రజల భవిష్యత్తుకు బాటలు వేశారు కనుక ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి కాపాడుకోవాలని కోరుతూ సమాజంలో అందరూ సమానమే అంటూ సామాజిక పోరాడిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని వారిని కొనియాడుతూ ఆయన జీవితంలో ఎంతో పేదరికం అనుభవిస్తూ కష్టపడి చదువుకొని దేశానికి గొప్ప నాయకుడిగా పేరుపొందాడు పేద ధనిక భేదము లేకుండా ప్రతి కిందిస్థాయి కి చెందిన సామాజిక వర్గ ప్రజలు కూడా పరిపాలన చేయాలని ఉద్దేశంతో ఓటు హక్కును కల్పించి తద్వారా రిజర్వేషన్లు కల్పించినందుకే ఇవాళ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఉన్నత సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు రిజర్వేషన్ ద్వారా ఎన్నో ఉన్నతమైన పదవులు అనుభవిస్తున్నారు అంటే ఆయన భిక్షనే అంటూ అందుకనే ప్రతి గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఆ మహనీయుని యువతి యువకులు విద్యావంతులు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు కోరారు. అంతేకాకుండా కాట్రపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పనులు పూర్తయినంతవరకు నా సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య, ఉప సర్పంచ్ చాగంటి యాదగిరి మరియు గ్రామ వార్డు సభ్యులు: జల్లె మహేష్ కాలేపాక కృష్ణవేణి పుట్ట ధనమ్మ కొయ్యల లలిత బొంత వెంకన్న జాటోత్ నరేష్ భవాని గడ్డ గ్రామ సర్పంచ్ నూనెవత్ లక్ష్మణ్ కేసముద్రం మండల మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి వల్లందాస్ ఉమా రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్ ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు హరినాయక్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు ఎం ఎస్ పి జిల్లా నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన జిల్లా కార్యదర్శి నిరుడు సామేలు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల కృష్ణమూర్తి అంబేద్కర్ యువజన సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు వల్లందాస్ రవి అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు పోలేపాక నాగరాజు సోమరపు మదర్ కాట్రపల్లి గ్రామ కాకతీయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లగొప్పుల రాజేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ దండు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్ మాల మహానాడు మండల నాయకులు బెజ్జం అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు జల్లె జాన్సన్ జల్లె ప్రశాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లెయాకాంబరం జల్లె రవీందర్ మునిగే చిన్నబాబు జల్లె కరుణాకర్ జల్లె అనిల్ జల్లె విజేందర్ సందేపాక జంపయ్య జల్లెసునయ్ తదితరులు అంబేద్కర్ యువజన సంఘం పెద్దలు చిన్నలు యువకులు మహిళలు అందరు పాల్గొని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్ర పర్వదినంగా పరిగణించిన ప్రభుత్వం...

**కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..**



**చిత్తూరు,నేటిధాత్రి:**తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల (మొల్లమాంబ) జయంతిని, మొదటి సారిగా మార్చి 13న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పర్వదినంగా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం తెలుగు జాతికే గర్వకారణమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రుల కృషికి, ముఖ్యంగా ఆతుకూరి మొల్లమాంబకు ఘనమైన గుర్తింపు లభించిందన్నారు.రామాయణాన్ని తెలుగులో రచించిన మొల్లమాంబకు నివాళిగా, ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ప్రపంచ ప్రసిద్ధి చెందిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు.2023లో జీవో నంబర్ 99 విడుదల విషయాన్ని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకుమ్మరి సామాజిక వర్గానికి చెందిన మొల్ల తొలి తెలుగు శూద్ర కవయిత్రిగా ఆది కవయిత్రిగా కూటమి ప్రభుత్వం కొనియాడుతూతెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రి మొల్ల కృషికి గుర్తింపునిస్తూఆమె జయంతిని రాష్ట్ర పర్వదినంగా జరపాలని పరిగణించడం,ఆమెకిచ్చే ఘనమైన నివాళి అని కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని కొనియాడారు...

# విద్యార్థులే ఉపాధ్యాయులైన




**చిట్యాల,నేటిదాత్రి:**చిట్యాల మండలం లోని తిరుమలాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి పాఠాలు బోధించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వారు ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకుంటారని క్రమశిక్షణ బాధ్యత కలిగి ఉండాలని విద్యార్థులకు హిత బోధన చేశారు ప్రైవేట్ బడులకంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామని దీటుగా విద్యను పిల్లలకు బోధిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శిరీష, ఉప సర్పంచ్ నల్ల అశోక్ , ప్రముఖ రచయిత దాసారపు నరేష్, ఆవుల నాగరాజు, హెచ్ఎం గా విశ్వ శ్రీ, తెలుగు టీచర్ గా స్వేచ్ఛ శృతి, గణితం మాస్టర్ గా రుత్విక్, భువనేశ్వర్, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జీపి సిబ్బందిని ప్రజలందరూ గౌరవించాలి

**అలియాబాద్ సర్పంచ్ సనత్ కుమార్ పటేల్**




**పరకాల,నేటిధాత్రి:**గ్రామపంచాయతీ సిబ్బంది క్షేమమే గ్రామ అభివృద్ధికి మూలమని అలియాబాద్ గ్రామ సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్ అన్నారు.శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి రెండు నెలల జీతాన్ని అందజేసి వారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రజలందరూ గౌరవంగా చూడాలని సూచించారు.వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.సిబ్బందికి సహకారం అందిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా,అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ సిబ్బందిపై సర్పంచ్ చూపించిన ఆదరణకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.దోమలు మరియు పాకురు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలిగ్రామంలో దోమల వ్యాప్తి వల్ల వచ్చే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సనత్ పటేల్ గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఎక్కడైనా నీరు నిల్వ ఉండే ప్రదేశాలు ఉంటే వెంటనే తొలగించాలని ఆయన కోరారు.నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పాకురు, దోమల పెరుగుదలకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఇంటి పరిసరాల్లో పాత టైర్లు,బకెట్లు, డబ్బాలు,కొబ్బరి చెక్కలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఇంటి ముందు,వెనుక ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి,ఏఎన్ఎం తో కలిసి తిరుగుతూ ప్రజలకు వివరించారు.

# కోటగుళ్లలో గణపురం ఎస్ఐ అశోక్ పూజలు



**గణపురం,నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఇటీవల గణపురం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన బొరగల అశోక్ శుక్రవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# ఆదివాసి గ్రామాల్లో మెగా వైద్య శిబిరం

**సోలార్ వీధి దీపాలు ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజ్**



**కరకగూడెం భద్రాద్రి,నేటిధాత్రి..**కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల వలస గుత్తి కోయ గ్రామాలైన నీలాద్రిపేటగండి,అశ్వాపురం పాడు గ్రామాలలో ప్రజలకు శుక్రవారం నీలాద్రిపేట గండి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఉచిత మెగా వైద్య శిబిరంతో పాటు సోలార్ వీధి దీపాలను కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఉచిత మెగా వైద్య శిబిరానికి సుమారుగా 70 కుటుంబాల నుండి 300 మంది ఆదీవాసీ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వలస గుత్తి కోయ గ్రామాలకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.వలస ఆదివాసి ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేస్తున్నామని తెలియజేశారు.విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను వారికి కల్పించేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ వారికి కూడా మెరుగైన జీవితాన్ని అందించడానికి ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులందరూ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలన్నింటిని కూడా వారికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు తమ గ్రామాల్లోకి ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీరలు,నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.యువతకు టీ-షర్ట్స్ తో పాటు వాలీబాల్ కిట్లను అందజేశారు.స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగులు,నోటుబుక్స్ తో పాటు సోలార్ స్టడీ ల్యాంప్స్ ను అందజేశారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను పంపిణీ చేశారు.గ్రామాలలో ప్రజలకు సేవాలందించిన వైద్య బృందానికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తమ గ్రామంలో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసినందులకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి,పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు సురేష్,,పి.వి.ఎన్ రావు,సిబ్బంది పాల్గొన్నారు



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ల" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....





మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# కాన్పు సజావుగా జరగాలంటే..
# ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె
ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.



ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

# పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా ?




వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.

- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

# అధిక బరువుతో బాధపడుతున్నారా..
## అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.

ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%ూ% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.



# కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా..
# ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!


కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి?

జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి.

బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని




జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

# మెరుగైన ఆరోగ్యం కోసం
# ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణలు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు.

మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా




సమతులాహారం   మితాహారం   తగినంత నీరు తీసుకోవాలి   మొక్కల ఆధారిత ప్రొటీన్స్
తీపి పదార్థాలకు చెక్   ఆరోగ్యకర కొవ్వులు   మనసుపెట్టి తినడం   సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

# ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో
# మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు.

ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లింగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి



గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్పరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.

FOLLOW US neti_dhatri · WATCH US Netidhatri TV · FOLLOW US netidhatri · FOLLOW US Netidhatri News
14-03-2026 నేటిధాత్రి

# పేదలకు అండగా భూక్య జంపన్న

## ఉచిత మెగా వైద్య శిబిరాలతో సేవలు.



●హైదరాబాదులో విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి

ములుగు జిల్లా, నేటిధాత్రి:
బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ద్వారా చికిత్స పొందిన పలువురు రోగులు కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జంపన్న వారిని ఆత్మీయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.
ఈనెల 11వ తేదీన తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురిని ఎంపిక చేసి హైదరాబాద్‌కు తరలించి నిపుణుల వైద్యుల ద్వారా ఆపరేషన్లు నిర్వహించారు. ఆపరేషన్లు విజయవంతంగా పూర్తయ్యాక రోగులు తిరిగి తాడ్వాయికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇప్పటివరకు 26 విడతలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాల ద్వారా సుమారు 16 వేల పైచిలుకు మందికి బీపీ, షుగర్ మరియు కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు.
అలాగే కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలను గుర్తించి ఇప్పటివరకు 3,284 పైచిలుకు మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేయించామని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలను కొనసాగిస్తూ కంటి చూపుతో ఇబ్బంది పడుతున్న పేదలకు నిరంతరం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జంపన్న తెలిపారు.
జంపన్న చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలకు స్థానిక ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు
# పరీక్ష ప్యాడులు పంపిణీ



●స్వేరోస్ జిల్లా మాజీ అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్
●ముఖ్యఅతిథిగా: కొంగంటి తిరుపతి సర్పంచ్

హన్మకొండ, నేటిధాత్రి:
హనుమకొండ జిల్లాలోని నడికుడ మండలంలోని కంటాత్మకూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతు పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయకుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి హాజరై విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించేలా ప్రయత్నం చేయాలని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడే విధంగా కష్టపడి చదివి ఉన్నతమైన శిఖరాన్ని అధిరోహించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జ్ జీవన్ రెడ్డి , మాదారపు నవీన్, కుమార్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అసత్య ఆరోపణలతో పబ్బం గడుపుతున్న ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట, నేటిధాత్రి:
వర్ధన్నపేట నియోజకవర్గంలో ఇసుక అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న ట్రాక్టర్ల యజమానులు మరియు డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకుండా ఎమ్మెల్యే నాగరాజు భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యేలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి విమర్శించారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో ఇసుక మాఫియా కొంతమంది వ్యక్తులపై దాడి చేయడం జరిగితే దాని మీద మాత్రమే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు తప్ప ఇసుక రవాణాను ఆపి వారి జీవనోపాధిని దెబ్బతీయాలని వారు చూడలేదని కాంగ్రెస్ జేబులు నింపుకోవడానికి అవసరమైన డబ్బులు వసూలు కాకపోవడంతోనే ఇసుక దందాను బందు చేసి ప్రతిపక్ష పార్టీలపై నిందలు వేసి పబ్బం గడుపుకుంటున్నారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు వారి యొక్క అవస్థలను పట్టించుకోని నెల నెల వారు చెల్లించవలసిన ఇఎంఐ ల గురించి మరియు వారి ఫైనాన్సు ల గురించి కుటుంబ సభ్యుల బతుకుదెరువు గురించైనా వారికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే నాగరాజును డిమాండ్ చేశారు.

# ప్రతి జిల్లాలో ముదిరాజ్ భవనాల స్థల
# కేటాయింపులపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలి



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ముదిరాజ్ సమాజానికి భవనాల నిర్మాణం కోసం స్థలాలను కేటాయించే అంశాన్ని రాబోయే బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని-మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ కోరారు.
ఈ మేరకు ఆయన రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్ ముదిరాజ్ నేతృత్వంలో మత్స్య, పశుసంవర్ధక, క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ను హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ముదిరాజ్ భవనాలు ఏర్పాటు చేస్తే చదువుకుంటున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అలాగే ముదిరాజ్ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించేందుకు ఈ భవనాలు కేంద్రాలుగా ఉపయోగపడతాయని అన్నారు. చదువు ఉన్నా సరైన శిక్షణ, మార్గదర్శకత్వం లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు.
ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాబోయే బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌ను కోరినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మెపా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దుండి అశోక్ ముదిరాజ్, చెన్న రాములు ముదిరాజ్, బలరాం ముదిరాజ్, పుట్టి రాజు ముదిరాజ్, శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు.తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ. 350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి. పాత బకాయిలు రూ. 2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.





●అనాథలకు భోజనం - మహిళలకు సత్కారం.. కవితక్క జన్మదిన వేడుకలు
●క్రీడాకారులకు బహుమతులు.. కవితక్క బర్త్‌డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు
●కవితక్క జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు
●అనాథాశ్రమాల్లో భోజన వితరణ - మహిళలకు సత్కారం - క్రీడాకారులకు బహుమతులు

# కవితక్క పుట్టిన రోజు.. వరంగల్‌లో సేవా కార్యక్రమాల జోరు

## జన్మదినాన్ని సేవా దినంగా మార్చిన జాగృతి నాయకులు వెలిగేటి రవికుమార్.










నేటిధాత్రి, వరంగల్.
వరంగల్ నగరంలో తెలంగాణ జాగృతి వెలిగేటి రవికుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వరంగల్ జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు వెలిగేటి రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కవితక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణకు కాబోయే తొలి మహిళా ముఖ్యమంత్రి మా కవితక్క కావాలని అమ్మవారిని కోరుకున్నట్లు రవి కుమార్ తెలిపారు.
అనంతరం వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ అనాథాశ్రమాల్లో ఉదయం టిఫిన్లు, మధ్యాహ్న భోజనం పంపిణీ చేశారు. అలాగే యువసేన ఆధ్వర్యంలో వరంగల్ ఖిల్లా గ్రౌండ్స్‌లో నిర్వహించిన టికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు షీల్డులు, ప్రైజ్ మనీ అందజేశారు.
ఇటీవల జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ మహిళలను శాలువాలతో సత్కరించి షీల్డులు అందజేస్తూ కవితక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి వరంగల్ ఈస్ట్ ఇన్‌చార్జ్ నూరున్నిసా, జిల్లా జాగృతి సెక్రెటరీ రమేష్, గోపిరెడ్డి వెంకట్, మురళి, సారయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు

## భారీగా తరలివచ్చిన జాగృతి నాయకులు, అభిమానులు






హైదరాబాద్ , నేటిధాత్రి:
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. గురువారం రాత్రి 12 గంటలు దాటిన తర్వాత జాగృతి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం ఉదయం వీర పండితులు ఆశీర్వాదం ఇవ్వగా, బంజారా పుజారులు కవితను దీవించారు. జాగృతి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ ఎత్తున తరలి వచ్చి ఆమెకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో అభిమానులతో కలిసి కవిత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా భారీ గజమాలతో జాగృతి నాయకులు, కార్యకర్తలు తమ అభిమానాన్నిచాటుకున్నారు. పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు, నాయకులు, పలువురు ప్రముఖులు ఆమెను కలిసి బర్త్ డే విషెష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగానూ జాగృతి నాయకులు, అభిమానులు ఘనంగా కవిత బర్త్ వేడుకలు నిర్వహించారు. అంతకుముందు కవిత గారికి వారి నివాసంలో బంజారా పీఠాధిపతులు, వేద పండితులు ఆమెకు వేద అశ్వీర్వచనం అందజేశారు.

### గోధుమలతో భారీ చిత్రం

యూపీలో గోధుమలతో కల్వకుంట్ల కవిత భారీ చిత్రాన్ని ప్రదర్శించారు. ఉత్తర ప్రదేశ్ లోని మురాదాబాద్ లో జావేద్ మాలిక్ అనే కళాకారుడు బిల్డింగ్ టెర్రస్ పై గోధుమలతో బతుకమ్మ ఎత్తుకున్న కవిత భారీ పటాన్ని చిత్రించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలంగాణ జాగృతి యువ నాయకులు మైలారం అరుణ్ రెడ్డి, కృష్ణారెడ్డి కవిత కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు ఈ చిత్రపటం ఏర్పాటు చేయించారు.

### డాక్యుమెంటరీ విడుదల

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా జాగృతి నాయకుడు చిన్ను గౌడ్ డాక్యుమెంటరీ ని రూపొందించారు. ప్రసాద్ ల్యాబ్స్ లో డాక్యుమెంటరీని ఆవిష్కరించిన కవిత తనయుడు ఆదిత్య ఆవిష్కరించారు. కవిత తెలంగాణ ఉద్యమ ప్రస్థానం, తెలంగాణ సాంస్కృతిక వైభవం పునరుజ్జీవం కోసం కవిత సాగించిన కృషి.. బతుకమ్మను విశ్వవ్యాప్తం చేయడానికి చేసిన పరిశ్రమ.. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పడుతున్న తపన.. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ కోసం రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా చేస్తున్న ప్రయత్నాలను విజువల్ డాక్యుమెంటరీలో పొందుపరిచారు. డాక్యుమెంటరీ రూపొందించిన చిన్ను గౌడ్ ను కవిత తనయుడు ఆదిత్య ప్రశంసించారు. కార్యక్రమంలో జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.
తనకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులకు ఈ సందర్భంగా కవిత కృతజ్ఞతలు తెలిపారు.

# వంటగ్యాస్ కొరతపై హోటల్స్ యజమానుల ఆందోళన

●ఆర్థిక మంత్రి పయ్యావులతో కలసి చర్చలు
●ఆంక్షలతో హోటల్స్ నడిపేందుకు సిద్ధమని వెల్లడి
●సోమవారం నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి



అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలో వంటగ్యాస్ కొరత తీవ్రమవుతున్న నేపథ్యంలో విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిశారు. గ్యాస్ కొరత కారణంగా హోటల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన పలు కీలక చర్యలపై చర్చించారు. విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్యాస్ పొదుపు కోసం తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొంటూ పలు ప్రతిపాదనలు మంత్రి ముందు ఉంచారు. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు హోటళ్ల పనివేళలను కుదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి సోమవారం హోటళ్లకు సెలవు దినంగా ప్రకటిస్తే గ్యాస్ పొదుపునకు అవకాశం ఉంటుందని సూచించారు. రెస్టారెంట్లలో లభించే మెనూను కుదించాలని, అలాగే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని నియంత్రించడం ద్వారా గ్యాస్ వినియోగాన్ని అదుపు చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం రెస్టారెంట్లకు కేవలం 75శాతం మాత్రమే గ్యాస్ సరఫరా జరుగుతోందని, హోటళ్లకు ఇచ్చే కోటా గ్యాస్ మరో రెండు రోజుల్లో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీ స్టార్ హోటల్స్ ప్రెసిడెంట్ స్వామి మాట్లాడుతూ, స్టార్ హోటళ్లకు మరో 5 నెలల వరకు సరిపడా అటౌఉ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. అయితే, సాధారణ హోటళ్లు మూతపడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హోటల్ యజమానుల సమస్యలను విన్న మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు. అన్ని హోటళ్లు ఒకేసారి కాకుండా, ప్రాంతాల వారీగా షెడ్యూల్ ప్రకారం తెరిచి ఉంచేలా ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.గ్యాస్ కొరతపై చర్చించేందుకు సోమవారం తర్వాత మంత్రుల కమిటీ సమావేశం కానుందని, ఆ రోజు హోటల్ అసోసియేషన్ ప్రతినిధులను కూడా పిలిచి చర్చించి కీలక నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. బర్నర్ల వినియోగం తగ్గించడం, ఇతర పొదుపు చర్యలపై ప్రభుత్వం త్వరలోనే స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయనుందని మంత్రి పేర్కొన్నారు.కాగా, వంటగ్యాస్ కొరత ప్రభావం సామాన్యులతో పాటు హోటల్ పరిశ్రమపై తీవ్రంగా పడుతోంది. ప్రభుత్వం తీసుకునే 'సోమవారం నిర్ణయం' రాష్ట్రంలోని వేలమంది హోటల్ కార్మికులు, వినియోగదారులపై ప్రభావం చూపనుంది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999